ప్రజాజ్యోతి
నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
శనివారం | 27 | జులై | 2024
పేజీలు: 10

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



యాదాద్రి భువనగిరి / ఆత్మకూర్ ఎం జూలై ప్రజా జ్యోతి ప్రతినిధి :ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెడంగె ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వారు మాట్లాడుతూ సమయానికి డాక్టర్లు స్టాఫ్ నర్సులు అందుబాటులో ఉండి ఆస్పత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి సరైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన ఇచ్చారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం

2



# రాష్ట్ర బడ్జెట్‌లో అన్ని వర్గాలకు న్యాయం

**రైతు పక్షపాతి ప్రభుత్వమని అనడానికి రాష్ట్ర బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి 72,659 కోట్ల రూపాయలు కేటాయించడమే నిదర్శనం**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



నల్లగొండ జులై 26(ప్రజాజ్యోతి): తమది రైతు పక్షపాతి ప్రభుత్వమని అనడానికి రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి 72,659 కోట్ల రూపాయలు కేటాయించడమే నిదర్శనమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం అయిన నల్గొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తాను 30 సంవత్సరాలు చట్టసభల్లో ఉన్నానని, ఎప్పుడు ఇంత మంచి బడ్జెట్ ను ప్రవేశపెట్టడం చూడలేదని అన్నారు. 2 లక్షల 91 వేల191 కోట్ల తో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ను తీసుకువచ్చిందని, ఇందులో కేవలం వ్యవసాయ రంగానికి 72,659 కోట్లు కేటాయించడం జరిగిందని, ఇందులో భాగంగా 31 వేల కోట్ల రూపాయలు రైతు రుణమాఫీకి కేటాయించామని, నీటిపారుదల రంగానికి 22 వేల కోట్ల రూపాయలు కేటాయించామని, దక్షిణ తెలంగాణలోని ఎస్ఎల్ బిసీ, శివన్నగూడెం, బ్రాహ్మణ వెల్లెముల, పాలమూరు- రంగారెడ్డి, సీతారామ ఒంటి ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించామని తెలిపారు. ఇవన్నీ తమది రైతు ప్రభుత్వం అని చెప్పడానికి నిదర్శనాలని తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధికి 29వేల కోట్లు కేటాయించామని, రోడ్లు భవనాల కు 7315 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో రాష్ట్రానికి మొండి చేయి చూపించినప్పటికీ 37 వేల కోట్ల రూపాయలు ఇందిరమ్మ 6 గ్యారంటీలకు అమలు చేస్తూ, ప్రతి నెల ఒకటో తేదీన ఉద్యోగులు, పెన్షనర్లకు జీతాలు ఇస్తున్నామని, అలాగే గత ప్రభుత్వం ..మిగతా 2లో

# దుక్కిదున్ని... కూలీలతో కలిసి నాట్లు వేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**రైతుగా రైతుల కష్టాలు తెలుసుకుని...అండగా నేను, మన రేవంత్ సర్కార్ ఉందంటూ భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే**



2

# మానవ అక్రమ రవాణాన్ని వ్యతిరేకిద్దాం వారి హక్కులు కాపాడుదాం

**ఎస్సై లోకేష్**

2





# మానవ అక్రమ రవాణాన్ని వ్యతిరేకిద్దాం వారి హక్కులు కాపాడుదాం

**ఎస్పై లోకేష్**

సూర్యాపేట టౌన్ జూలై 26(ప్రజాజ్యోతి):మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్పై లోకేష్ పాల్గొని మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా చేయడం నేరమని వ్యాపారంలో కొనేవారు అమ్మేవారు వస్తువులు ఉన్నట్లుగానే మానవ అక్రమాన్న లో మనుషులే వస్తువులుగా అమ్మకం చెంది మోసపోతున్నారని దాని అరికట్టడానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన అన్నారు.చైల్డ్ ఆన్లైన్ 1098,122 100,నెంబర్లను సద్వినియోగం చేసుకోవాలని ఎప్పటికప్పుడు ఎక్కడైనా పిల్లలపై అత్యాచారాలు అగత్యాలు జరిగితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని తెలిపారు.ఎయిడ్ కోఆర్డినేటర్ రాజేష్ మాట్లాడుతూ పిల్లలను అక్రమ రవాణా చేయడం ద్వారా వ్యభిచార వృత్తులకు పిల్లలను దించడం,చట్టపరమైన నేరమని,పిల్లలు పనిలో కాదు బల్లో ఉండాలని,కోరారుపిల్లలపై జరుగుతున్న అగత్యాలు అత్యాచారాలు అరికట్టడంలో అందరు భాగస్వాములు కావాలని కోరారు,పిల్లలను బెదిరించడం,బలవంతం చేయడం అసభ్యంగా ప్రవర్తించడం పిల్లల పట్ల చిన్నచూపు చేయడం వంటి చట్టం ప్రకారం నేరమని వారన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సునీత బాలల పరిరక్షణ అధికారి నాగుల్ మీరా,సామాజిక కార్యకర్త శ్రీలక్ష్మి,ఎయిడ్ సోషల్ మొబిలైజర్స్ వగ్గు సోమన్న, ఎలంధర్,అంజలి, వెంకటేష్, అంగన్వాడి కార్యకర్తలు కవిత,సువర్ణ,పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దుక్కిదున్ని.. కూలీలతో కలిసి నాట్లు వేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**రైతుగా రైతుల కష్టాలు తెలుకుని...అండగా నేను, మన రేవంత్ సర్కార్ ఉందంటూ భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే**



మిర్యాలగూడ, జులై 26,( ప్రజా జ్యోతి ):: ట్రాక్టర్ తో మడి దున్ని....రైతు తో మమేకమై....కూలీలతో కలిసి నాట్లు వేసి నేనూ మీలో ఒకడినంటూ భరోసా కల్పిస్తూ.... వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకుని నేను, మన రేవంత్ సర్కార్ అండగా ఉందంటూ అభయమిచ్చాడు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ). ముచ్చట గొలిపే ఈ దృశ్యం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి మండలం కల్వలపాలెం శివారులో చోటుచేసుకుంది. భీమారం- సూర్యాపేట రహదారి పనులు పరిశీలించేందుకు వెళ్లిన ఎమ్మెల్యే సమీపంలో వ్యవసాయ పనులు చేసుకుంటున్న రైతుల వద్దకు వెళ్లారు. స్వతహాగా రైతు బిడ్డ అయిన ఎమ్మెల్యే చొక్కా విసిరి, తలకు రుమాలు చుట్టి, పాయింట్ పైకి ఎగ గట్టి మట్టి సువాసనలు ఆస్వాదిస్తూ మడిలో దిగి ట్రాక్టర్ తో దమ్ము చేశారు. అనంతరం కూలీలతో కలిసి నాట్లు వేశారు. రైతులతో ఆయన మాట్లాడుతూ రుణమాఫీ జరిగిందా అనే విషయంపై ఆరా తీశారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర బడ్జెట్లో సింహభాగం దాదాపు 75 వేల కోట్ల రూపాయలు వ్యవసాయానికి కేటాయించిన ఏకైక సర్కార్ రేవంత్ రెడ్డి ప్రభుత్వందే అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే తమతో కలిసి దుక్కి దున్ని, నాట్లు వేయడం తో పాటు తమ సమస్యలను అడిగి తెలుసుకోవడం పట్ల రైతు కూలీలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను అభినందించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్ముడు బోయిన అర్జున్, బిఎల్ఆర్ బ్రదర్స్ ఉన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో అన్ని వర్గాలకు న్యాయం

మొదటి పేజీ తరువాయి...



చేసిన అప్పులలో ఇప్పటివరకు 46వేల 200 కోట్ల రూపాయలు అప్పులు, వడ్డీ చెల్లించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పుడు 75577 కోట్ల రూపాయలతో మిగులు రాష్ట్రంగా ఉండేదని, కానీ తాము అధికారంలోకి వచ్చే నాటికి ఆరు లక్షల 71 వేల 351 కోట్లు అప్పులతో రాష్ట్రాన్ని మాకు ఇచ్చారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అవసరం లేకుండా మూడు లిఫ్టులను ఏర్పాటు చేశారని అన్నారు. రైతుకూలీలకు ఇచ్చే 12,000 రూపాయల ను త్వరలోనే అమలు చేస్తామని, ఏ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 72,000 కోట్లు కేటాయించలేదని, దేశ చరిత్రలోనే ఇంత పెద్ద ఎత్తున నిధులు కేటాయించింది తమ ప్రభుత్వమేనని అన్నారు. పది రోజుల్లో బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు ట్రయల్ రన్ నిర్వహిస్తున్నామని, డిసెంబర్ లోపు కాలువలను పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు. ఎస్ఎల్ బీసీ సొరంగం పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు అమెరికా నుండి కొత్త మిషను తెప్పించనున్నామని, ఎస్ ఎల్ బి సి పూర్తి అయితే 4 లక్షల ఎకరాలకు నీరందుతుందని వెల్లడించారు. నల్గొండలోని పెండింగ్ ప్రాజెక్టులతో పాటు, పాలమూరు- రంగారెడ్డి వంటి ప్రజక్టులను పూర్తి చేస్తామనితెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 80 కోట్ల రూపాయలతో 20 ఎకరాల విస్తీర్ణంలో బహుళ ప్రయోజనాల వసతి గృహాలను ఏర్పాటు చేస్తున్నామని, ఈ వసతి గృహాల్లో అన్ని కులాలకు సంబంధించిన విద్యార్థులను తీసుకోవడం జరుగుతుందని, రెండు నెలల్లో ఈ హాస్టల్ల నిర్మాణానికి టెండర్లు పిలుస్తున్నామని మంత్రి ప్రకటించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటుపై క్యాబినెట్లో చర్చించడమే కాకుండా, వంద కోట్ల రూపాయల బడ్జెట్ ను పెడుతున్నామని ఆయన తెలిపారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మంత్రితో ఉన్నారు. అనంతరం మంత్రి క్యాంప్ కార్యాలయం సమీపంలోని మున్సిపల్ పార్కులో ప్రజల వద్దనుండి ఫిర్యాదులు స్వీకరించారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం

**బీసీల ఆత్మ గౌరవం దెబ్బతీసిన కేంద్ర రాష్ట్ర బడ్జెట్**

**బడ్జెట్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించారు**

**బడ్జెట్ ను సవరించి బీసీలకు పేద విద్యార్థులకు న్యాయం చేయకపోతే ఎమ్మెల్యే, ఎంపీలను గెలవుట్ చేస్తాం మిలిటెంట్ ఉద్యమాలు చేస్తాం**



యాదాద్రి భువనగిరి జూలై 25 (ప్రజా జ్యోతి) ప్రతినిధి: భువనగిరి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీసీలకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేద విద్యార్థులకు నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్, గుండెబోయిన శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన దిష్టిబొమ్మ దహనం నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ ఏవి కిరణ్ కుమార్, బట్టు రామచంద్రయ్య, బిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ జంగం పాండు, కౌన్సిలర్ భగత్, సిరిపంగా సుభాష్ తుమ్మేటి మహేష్, ముఖ్య నాయకులుగా వందలాది మంది విద్యార్థులతో నిరసనగా ప్రిన్స్ చౌరస్తాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం ధర్నా నిర్వహించారు అఖిలపక్ష నాయకులకు పోలీసులకు మధ్య వివాదం తలెత్తడంతో ధర్నా ఉధృతంగా మారింది వారు మాట్లాడుతూ బీసీలకు బడ్జెట్లో అరకొర నిధులు కేటాయించడం దుర్మార్గం 60 శాతం ఉన్న బీసీలకు రాష్ట్ర బడ్జెట్లో 2% విధులు కేటాయించడం దుర్మార్గం ఈ సిగ్గులేని రాష్ట్ర ప్రభుత్వం బీసీలే ఊపిరి అని చెప్పి అధికారంలోకి వచ్చాక బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని గెలిచాక బీసీలను విస్మరించడం అన్యాయమన్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సవరించి బీసీలకు అధిక సంఖ్యలో నిధులు కేటాయించి విద్యార్థులకు రావాల్సిన బడ్జెట్ను ఇవ్వాలన్నారు 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో 85 కోట్లున్న బీసీలకు కేంద్ర ప్రభుత్వం 3300 కోట్లు కేటాయించడం దుర్మార్గం అన్నారు దోపిడి పీడన వివక్షకు గురవుతున్న జాతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉందన్నారు ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ విద్యా వైద్య రంగాలలో అవకాశాలు కల్పించాలన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే బడ్జెట్ను సవరించి న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్,బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ వివి కిరణ్ కుమార్, బిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ జనగం పాండు, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, కౌన్సిలర్ భగత్, తిరుపంగా సుభాష్, తుమ్మేటి మహేష్, గుండెబోయిన శంకర, నాకోటి నాగేష్, చిన్న, రమాదేవి, ఉషారాణి, భాస్కర్, వినయ్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మంచి వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**ఆగస్టు చివరి నాటికి నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల పనులు పూర్తి రాష్ట్ర ముఖ్యమంత్రితో ప్రారంభం**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్లగొండ జులై 26(ప్రజాజ్యోతి): నల్గొండ నూతన ప్రభుత్వ వైద్య కళాశాల భవనాన్ని ఆగస్టు చివరినాటికి పూర్తి చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో ప్రారంభిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రం సమీపంలోని ఎస్ ఎల్ బి సి కాలనీ వద్ద నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల పనులను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ఆగస్టు చివరి నాటికి పనులను పూర్తి చేసి ప్రభుత్వ వైద్య కళాశాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులు, ప్రొఫెసర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని గత ఆరు నెలల నుండి వైద్య కళాశాల పనులను వేగవంతం చేశామని చెప్పారు. ఉస్మానియా, గాంధీ, కాకతీయ తర్వాత ఎక్కువ మంది రోగులు వస్తున్నది నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికే నని తెలిపారు. ఈ వైద్య కళాశాల పూర్తయితే విద్యార్థులకు ఎంతో వీలుగా ఉంటుందన్నారు. ఇప్పటివరకే 95% పనులు పూర్తయ్యాయని ,బాలికల వసతిగృహం సెప్టెంబర్ లో పూర్తవుతుందని, పనులలో నాణ్యత ఉండాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. రాష్ట్రంలోనే నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలను ఉత్తమ వైద్య కళాశాలగా, మోడల్ వైద్య కళాశాలగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. వైద్యం కోసం పేద ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల వైపు చూస్తున్నారని,ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి అప్పులపాలవుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని తమ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచాలని, నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆరోగ్యశ్రీ సైతం అమలు చేస్తామని, అన్ని వసతులు కల్పిస్తామని, ముఖ్యంగా సిబ్బందికి ట్రాన్స్పోర్ట్ కోసం రెండు ఏసీ బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. తాగునీరు, సివిల్ పనులు, విద్యుత్తు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తామన్నారు. నర్సింగ్ కళాశాలకు 20 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, నర్సింగ్ కళాశాలను సైతం ఇదే క్యాంపస్ లో నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి,ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ తదితరులు ఉన్నారు.



# తెలంగాణపై కేంద్ర ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలి



**మాజీ ఎంపీపీ సుధా గాని ఎట్టన్నా చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సిపిఎం నాయకులు.**

ఆలేరు, జూలై 26(ప్రజాజ్యోతి): తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పక్షపాతి ధోరణి మార్చుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. సిపిఎం సీనియర్ నాయకుడు, ఆలేరు మాజీ ఎంపీపీ సూదగాని ఎట్టన్నా 16వ వర్ధంతి పురస్కరించుకొని శుక్రవారం ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో వర్ధంతి కార్యక్రమానికి విచ్చేసిన ఆయన పెట్టన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ ఎట్టన్న జీవితాంతం వ్యవసాయ కూలీల కూలి రేట్ల పెంపు కోసం, జీతగాళ్ల హక్కుల కోసం, భూమి లేని పేదల కు భూమికోసం, గీసే వాడికే చెట్టుకోసం, సమాజంలో కొనసాగుతున్న కుల వివక్షకు వ్యతిరేకంగా మహిళల సమానత్వం కోసం, హక్కుల కోసం పోరాటాలు చేస్తూ కార్మికుల కనీస వేతనాల కోసం నిరంతరం ఉద్యమాలు నడిపిన పోరాట యోధుడని అన్నారు. ఉమ్మడి భువనగిరి డివిజన్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శిగా, ఉమ్మడి నల్గొండ జిల్లా సిపిఎం కమిటీ సభ్యుడిగా, గీత కార్మిక సంఘం నాయకుడిగా కామ్రేడ్ ఎట్టన్న అన్ని వర్గాల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించిన ప్రజానాయకుడు కామ్రేడ్ ఎట్టన్న అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి ధూపాటి వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్యరాజయ, బుగ్గ నవీన్, శాఖ కార్యదర్శి కారే రాజు, మాజీ సర్పంచులు సైదాపురం నరసయ్య, సూదగాని నరసమ్మ, సీత శ్రీహరి, నాయకులు సిరిగిరి స్వామి, బుగ్గ ఎర్రయ్య, పాల సెంటర్ గాని పరుశరాములు, మల్లేష్, బుగ్గ ప్రవీణ్, రామచెర్ల సిద్ధులు, సైదాపురం ప్రశాంత్, సిరిగిరి సారయ్య, గడ్డమీది రామచందర్, బుగ్గ యాదగిరి, నరసయ్య, సైదాపురం మల్లయ్య తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

**కోదాడలో ఘనంగా వన మహోత్సవం**

**మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని. ప్రమీల**

కోదాడ టౌన్ జూలై 26 ( ప్రజా జ్యోతి): భావితరాలకుహోస్వచ్ఛమైన గాలిని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని. ప్రమీల అన్నారు. శుక్రవారం పట్టణంలోని 3, 5, 6 వార్డుల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని కమిషనర్ రమాదేవి స్థానిక వార్డు కౌన్సిలర్లు కందుల. కోటేశ్వరరావు, చంద్రశేఖర్ లతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వాతావరణంలో కాలుష్యం తగ్గాలంటే ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని పిలుపునిచ్చారు.వార్డుల్లో మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం సీజనాల్ వ్యాధులు, దోమలు వ్యాప్తి చెందకుండా దోమల మందును పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో డి. ఈ రాజ్యలక్ష్మిహెూఏ. ఈ. అంజలి శానిటరీ ఇన్ స్పెక్టర్ యాదగిరి, ఈ భవాని, రవీందర్, నాగరాజు ఆశ వర్కర్లు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





## మందనపల్లిలో రైతు బీమా దరఖాస్తుల స్వీకరణ

**రైతుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్న మండల వ్యవసాయ అధికారిని దీప్తి**

ఆలేరు, జూలై 26(ప్రజాజ్యోతి): ఆలేరు మండలం మదనపల్లి గ్రామంలో రైతు బీమా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని దీప్తి మాట్లాడుతూ జూన్ 28 వరకు భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు పట్టాదారు పాస్ పుస్తకం తో రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గతంలో రైతు బీమా కు దరఖాస్తు చేసుకున్న రైతులు మళ్లీ దరఖాస్తు చేయ వలసిన అవసరం లేదని వారి దరఖాస్తులలో ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే ఈ నెల 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతు బీమాకు కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 5వ తేదీ చివరి తేదీని అర్హులైన రైతులు వెంటనే రైతు బీమా దరఖాస్తులతో మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమర్పించాలని అన్నారు. మదనపల్లి గ్రామంలో రైతు బీమాకు అర్హులైన జాబితాలను గ్రామపంచాయతీ, రైతు వేదికల వద్ద ప్రదర్శిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు శాలిని, శివకుమార్, నాగార్జున, పలు గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వర్ణ భారతీ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

**పేద ఆర్య వైశ్యుడు వంశీకృష్ణ మృతదేహానికి అంత్యక్రియలు..**

**వంశీకృష్ణ మృతి పట్ల సంతాపం తెలిపిన పలువురు పట్టణ ప్రముఖులు**



కోదాడ టౌన్ జూలై 26 ( ప్రజా జ్యోతి): కోదాడ పట్టణ పరిధిలోని తమ్మర పేద ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన తూములూరి. వంశీకృష్ణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బస్టాండ్ ఏరియాలో కాలం గడుపుతూ ఈరోజు తెల్లవారుజామున మృతి చెందాడు.అంత్యక్రియలు నిర్వహించేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతోహవిషయం తెలుసుకున్న కోదాడ స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గాదం శెట్టి. శ్రీనివాసరావు, ట్రస్ట్ సభ్యులు, వంశీకృష్ణ దూరపు బంధువులు, మిత్రులు, స్థానిక బిజెపి నాయకుల సహకారంతో కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి నుండి వైకుంఠ రథంపై తీసుకెళ్లి బాలాజీ నగర్ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.ఉన్నతమైన చదువులు చదివిన వంశీకృష్ణ ఆరోగ్యంగా ఉన్న రోజుల్లో ఎందరో పేదలకు రేషన్ కార్డులు, ప్రభుత్వ పథకాలు అందించి నిస్వార్థంగా సేవ చేశారని వారు చేసిన సేవలను పలువురు స్మరించారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు గాదంశెట్టి. శ్రీనివాసరావు, కోశాధికారి. ఇరుకుళ్ల.చెన్నకేశవరావు,జాయింట్ సెక్రటరీ యాద. సుధాకర్,బిజెపి సీనియర్ నాయకులు కనగాల. వెంకటరామయ్య,నూనె. సులోచన, కనగాల. నారాయణ, అక్కిరాజు. యశ్వంత్, వంగవీటి. శ్రీనివాసరావు,రాయపూడి.వెంకటనారాయణ, బంధువులు రేపాల.నాగేందర్, తూములూరి.గోపి,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## సర్కార్ బడికి కోటి - ప్రభుత్వ విద్యను కార్పొరేట్ స్థాయికి చేర్చేందుకు మరో ముందడుగు

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**

మిర్యాలగూడ, జులై 26,( ప్రజా జ్యోతి ): రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా విధానాన్ని మెరుగుపరిచి, అధునాతన సౌకర్యాలతో కార్పోరేట్ స్థాయిలో సర్కార్బడులను అభివృద్ధి చేసేందుకు చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం లోని పాఠశాలకు కోటి రూపాయల నిధులు మంజూరు చేసినట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ) శుక్రవారం వెల్లడించారు. ఆడపిల్లల చదువు ఇంటికి వెలుగు అనే ఉద్దేశంతో బాలికా విద్యను ప్రోత్సహించేందుకు ముందుగా నియోజకవర్గంలోని మిర్యాలగూడ పట్టణంలో ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు నిధులు మంజూరు చేయాలంటూ ఎమ్మెల్యే బిఎల్ఆర్ జిల్లా కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. దానిలో భాగంగా శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థినులను సమావేశపరచి పాఠశాలలో ఉన్న సమస్యలను, కావలసిన అవసరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోటి రూపాయల నిధులతో కనీస సౌకర్యాలతో పాటు కార్పొరేట్ స్థాయిలో లైబ్రరీ, కంప్యూటర్, సైన్స్ ల్యాబ్ ల ఏర్పాటు చేయించడం జరుగుతుందన్నారు. డిజిటల్ పాఠాలు నేర్చుకునేందుకు అనువైన సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు ప్రైవేట్ కార్పొరేట్ స్థాయి విద్యార్థులకు దీటుగా పోటీపడి చదవాలని కోరారు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వాన్ని ఒప్పించి నిధులు సాధిస్తానని బిఎల్ఆర్ అన్నారు. నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో అగ్రభాగాన ఉన్న ప్రభుత్వ విద్య అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## సైనికుల త్యాగాలు చిరస్మరణీయం

**కార్గిల్ యుద్ధ వీరుడు గోపయ్య చారి విగ్రహానికి నివాళులు**

**కోదాడలో ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్**

కోదాడ టౌన్ జూలై 26 ( ప్రజా జ్యోతి): దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల త్యాగాలు చిరస్మరణీయమని ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ స్టేట్ కోఆర్డినేటర్, జిల్లా అధ్యక్షులు, డాక్టర్ గుండా. మధుసూదన్ రావు అన్నారు. శుక్రవారం కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా పట్టణంలోని సూర్యాపేట రోడ్డులో ప్రధాన రహదారిపై కార్గిల్ యుద్ధంలో పోరాడి అమరుడైన గోపయ్య చారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కుటుంబాలకు దూరంగా ఉంటూ దేశ సరిహద్దుల్లో సైనికులు విధులు నిర్వర్తించడం వల్లే ప్రజలందరూ సంతోషంగా ఉంటున్నారని తెలిపారు.నేటి యువత దేశ సైనికులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దేశం కోసం వారు చేసిన త్యాగాలను స్మరించారు.. ఈ కార్యక్రమంలో ప్యాట్రన్ గుండపునేని. నాగేశ్వరరావు, పిఆర్వో శేకు.రమేష్, సత్యనారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్‌సిసి ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్




విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు మంజుల. కార్యక్రమానికి హాజరైన ఎన్సిసి క్యాడేట్లు, విద్యార్థులు.

ఆలేరు, జూలై 26(ప్రజాజ్యోతి): ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్సిసి ఆధ్వర్యంలో శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ 'రజత్ జయంతి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ సి సి కాడెట్లకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రధానోపాధ్యాయురాలు డి.మంజుల మాట్లాడుతూ భరతమాత తలపై మెరిసే మంచు కిరీటం లాంటి




కాశ్మీర్ కోసం కయ్యానికి కాలు దువ్విన పాకిస్థాన్ ను ఓడించి, భారతమాత సిగలో ఎర్రని గులాబీలై వికసించిన అమర జవానులకు నివాళులు అర్పించే రోజు ఈ రోజని అన్నారు.1999వ సంవత్సరంలో కాశ్మీర్ లోని సియాచిన్ ప్రాంతాన్నిఆక్రమించడానికి ఎ ాకిస్థాన్ ప్రయత్నించినప్పుడు ఆ ప్రయత్నాన్ని తిప్పికొట్టి భారత్ తమ భూభాగాన్ని చేజిక్కించుకుందని,

"ఆపరేషన్ విజయ్(%శీజూవతీఫ్‌అశీఅ జఱఱషీ-తీఎ%)" గా పిలువబడే యుద్ధంలో మొత్తం 520 మంది భారతదేశ సైనికులు మరణించారని, సుమారు 3 నెలల పాటు ప్రపంచం లోనే ఎత్తైన ప్రదేశంలో జరిగిన ఈయుద్ధం జులై 26న ముగిసిందని, అందుకే ఈ రోజును "కార్గిల్ విజయ్ దివస్" గా జరుప పడుతుందని అన్నారు. ప్రతీ పౌరుడు ప్రతి విద్యార్థి జవానుల త్యాగాలను తలచుకొని స్ఫూర్తి పొంది దేశభక్తి అలవరచుకోవలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి అధికారి దూడల వెంకటేశ్, సీనియర్ ఉపాధ్యాయులు యోగేశ్వర్ రావు, డా. పోరెడ్డి రంగయ్య, రావుల సత్యనారాయణ రెడ్డి, జె. సైదులు, పరమేశ్, నరేంద్రస్వామి, శంకర్ రెడ్డి, ఆర్, సైదులు, పూల నాగయ్య, మేఘరాజు, హేమలత, జ్ఞానప్రసూన, రాధిక, రోహిణి, సుజారాణి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

హుజూర్ నగర్ జూలై 26(ప్రజా జ్యోతి): విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను కలిగి ఉండాలని ఎస్.ఐ ముత్తయ్య తెలిపారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఇన్వెస్టిట్యూర్ సేరీమని



నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ ముత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు తమకు అభిరుచి ఉన్న సబ్జెక్టులో రాణించాలని అన్నారు.నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో మంచి చెడుల మధ్య తారతమ్యాన్ని తెలుసుకోగలరని అన్నారు.భవిష్యత్తు అంతా విద్యార్థులదే అని,కాబట్టి విద్యార్థులు జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. అనంతరం హౌస్ కెప్టెన్ కు బ్యాడ్జీలను ప్రధానం చేశారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డీసీ ప్రకాష్, పాఠశాల ప్రిన్సిపాల్ మురుగన్..పాఠశాల అడ్మిన్ టీం కోటేశ్వరరావు, మౌనిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమికోన్నత దామెర పాఠశాలకు ఉపకరణ సామాగ్రి అందజేత

నాంపల్లి,జులై,26(ప్రజా జ్యోతి):ప్రాథమికోన్నత పాఠశాల దామెరకు సేవాస్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.75,000 శ్రీనివాస్ విలువైన పాఠశాల ఉపకరణ సామాగ్రి, ప్రింటర్, బోధన అభ్యసన సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి స్వర్ణ కుమారి సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల మరియు గ్రామ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందా రాజశేఖరం పాఠశాలకు




విలువైన సామాగ్రి అందించినందుకు సేవా స్ఫూర్తి ఫౌండేషన్ స్థాపకులు ఒంగూరు విజయ భాస్కర్ రెడ్డికి, సేవాస్ఫూర్తి ఫౌండేషన్ డైరెక్టర్ ఊరే సుగ్రీవ రెడ్డి ,ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్ కి కృతజ్ఞతలు తెలిపారు. సేవాస్ఫూర్తి ఫౌండేషన్ స్థాపకులు, అధ్యక్షులు ఒంగూరు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ దామెర ప్రాథమికోన్నత పాఠశాలకు ఏ అవసరాలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని,అన్ని వసతులు కల్పించే విధంగా కృషి చేస్తామని, గ్రామ ప్రజలు ప్రభుత్వ పాఠశాలలలోనే విద్యార్థులను చదివించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సేవాస్ఫూర్తి ఫౌండేషన్ స్థాపకులు,అధ్యక్షులు ఒంగూరు విజయభాస్కర్ రెడ్డి , ఫౌండేషన్ డైరెక్టర్ వూరే సుగ్రీవ రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్,వూరే బుచ్చిరెడ్డి వూరే విజయ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి స్వర్ణ కుమారి, గ్రామ మాజీ సర్పంచ్ దామెర యాదగిరి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బలుసుల నాగరాణి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందా రాజశేఖరం, ఉపాధ్యాయులు బత్తుల యాదయ్య, గుంటి వెంకటరమణ, జ్యోతి, శ్రీహరి, గురిజ మహేష్, ఉజ్వల , రాచమల్ల శ్రవణ్ కుమార్, శిరీష, బుడిగపాక రవి,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గుండాల ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేసిన యాదాద్రి జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్

**అమ్మ ఆదర్శ పాఠశాల పనుల నిధులు విడుదల చేయలేదని యంపిడివో, పిఆర్ఎఈ పై ఆగ్రహం**





యాదాద్రి భువనగిరి జూలై 26( ప్రజా జ్యోతి) గుండాల ప్రతినిధి: గుండాల మండల కేంద్రంలోని ఎంపీడీవో, ప్రభుత్వ వైద్యశాల, తెలంగాణ ఆదర్శ పాఠశాల, కస్తూరిబా గురుకుల బాలికల పాఠశాలను యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ శుక్రవారం తనిఖీ నిర్వహించి వాటి నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హాజర్ రిజిస్టర్ పరిశీలించి పని చేసే సిబ్బంది విధులకు ఆటంకం కలిగించకుండా సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలని అన్నారు అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు పూర్తయిన బిల్లులను చెల్లించకపోవడంపై ఎంపీడీవో పిఆర్ఏలను మందలించారు తెలంగాణ ఆదర్శ పాఠశాల హాస్టల్ ముందు ప్రదేశం అంతా బురదగా మారడంతో విద్యార్థులకు ఇబ్బంది అయితుంది అని తెలపడంతో పాచిల్ల కార్యదర్శికి వెంటనే బురద ఉన్న ప్రదేశంలో మట్టి పోయించాలని ఆదేశించారు

## ఆటోలో తరలిస్తున్న ఐదు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత



మిర్యాలగూడ, జులై 26,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం శివారు లో ఆటోలో అక్రమంగా తరలిస్తున్న ఐదు క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై కే. నరేష్ కుమార్ తెలిపారు. దంజ్యాతండాకు చెందిన ధనావత్ నాగు ఏడు కోట్ల తండా పరిసర ప్రాంతాల నుండి లబ్ధిదారుల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసిన ప్రజా పంపిణీ బియ్యాన్ని ఆటోలో తరలిస్తుండగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కే.నరేష్ కుమార్ తెలిపారు.

## బ్యాటరీ పవర్ స్ప్రే ట్యాంకులు పంపిణీ

**చిలుకూరు జిపి కార్యాలయంలో బ్యాటర్ పవర్ స్ప్రే ట్యాంకులను పంపిణీ చేస్తున్న ఎంపీడీవో గిరిబాబు**

చిలుకూరు జులై 26 (ప్రజా జ్యోతి) : మండల పరిషత్ కార్యాలయం నుండి మండల కేంద్రం చిలుకూరు, బేతవోలు, నారాయణపురం, రామాపురం గ్రామపంచాయతీ కార్యాలయాలకు శుక్రవారం చిలుకూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో బ్యాటరీ పవర్ స్ప్రే ట్యాంకులను ఎంపీడీవో గిరిబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఎప్పటికప్పుడు దోమల మందును పిచ్చికారి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఇబ్రహీం, గ్రామపంచాయతీ కార్యదర్శులు షరీఫుద్దీన్, అజ్మతుల్లా, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, జిపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సాగర్ నీటితో బావులు, చెరువులు నింపాలి

**సిపిఐ మండల కన్వీనర్ కందుల వెంకటేశ్వర్లు**



హుజూర్ నగర్, జూలై 26 (ప్రజా జ్యోతి): సాగర్ నీటితో బావులు, చెరువులు నింపాలని సిపిఐ మండల కన్వీనర్ కందుల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం అమరవరం గ్రామంలో జరిగిన సిపిఐశాఖా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భూగర్భ జలాలు మా ప్రాంతంలో కూడా ఎండిపోయినాయి. నేటికీ అడపాదడపా కురిసిన వర్షాలకు ఏ ఒక్క బావిలోకి నీరు రాలేదు. కావున అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సాగర్ నుండి బావులు, చెరువులు నింపాలని అధికారులను కోరారు. ఈనెల 29 వ తేదీన స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల విస్తృత నిర్మాణ కౌన్సిల్ సమావేశం ఉందని తెలియజేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో అమరారం శాఖ కార్యదర్శి పగిడిపాటి సైదిరెడ్డి, గుంజ ఉపేందర్, గుంజ వెంకన్న, కట్టా రామిరెడ్డి, మద్దుల కృష్ణ, పగిలి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఆలేరును ప్రకటించాలి

ఆలేరు, జూలై 26(ప్రజాజ్యోతి): ఆలేరు ను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా వెంటనే ప్రకటించాలని, ఆలేరు పెద్ద వాగు పై నూతన బ్రిడ్జిని యుద్ధ ప్రాతిపదికన పునర్నిర్మాణం చేపట్టాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 31న ఆలేరు వైఎస్ఎన్ గార్డెన్ లో జరగనున్న సదస్సును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని ప్రజలు పోరాడుతున్న ఆలేరు నియోజకవర్గం నుండి ఎన్నికైన ఏ ప్రజా ప్రతినిధి ఎన్నికల ముందు హామీలు ఇస్తూ ఎన్నికల అనంతరం పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. ఆలేరు ప్రజల ఆకాంక్షైన రెవిన్యూ డివిజన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టి పరిస్థితులలోను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని, లేకుంటే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవడం కోసం ఈనెల 31న జరిగే నియోజకవర్గ స్థాయి సదస్సును విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజలకు, ప్రజాసంఘాలకు, విద్యార్థి, యువజన, మహిళా సంఘాల ప్రతినిధులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. దశాబ్దాల క్రితం ఆలేరు పట్టణంలో పెద్దవాగుపై నిర్మించిన బ్రిడ్జి శిథిలావస్థకు చేరుతుందని ఈ బ్రిడ్జిపై ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియదని ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని యుద్ధ ప్రాతిపదికన నూతన బ్రిడ్జిని పునర్ నిర్మించాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణపై కేంద్రం వివక్ష

**పెండింగ్ ప్రాజెక్టులపై రాష్ట్రం నిధులు కేటాయించాలి..**
**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు**

సంస్థాన్ నారాయణపురం, జూలై 26, (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్రంపై మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వివక్షతను ప్రదర్శిస్తున్నదని సిపిఐ ఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు ఆరోపించారు. సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో శు క్రవారం సిపిఎం నేతల బృందం విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి నామమాత్రపు నిధులు కూడా ఇవ్వలేదని ఇది సరి అయిన కాదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం నిధులు కేటాయించాలని సూచించారు. మునుగోడు నియోజకవర్గంలోని ఎస్ఎల్బీసీ డిండి ఎత్తిపోతల పథకాలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉమ్మడి జిల్లాలోనే ఉన్న నిధులు కేటాయించలేకపోయారన్నారు. చేనేత రంగానికి 367 కోట్లు కేటాయించిన అవి జీతభత్యాల కే సరిపోతాయన్నారు. అన్ని రకాల వరి ధాన్యానికి క్వింటాలుకు 500 బోనస్ ఇవ్వాలని కోరారు. రైతు భరోసా పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల అభివృద్ధి కోసం బడ్జెట్ను కేటాయించాలని సూచించారు. ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి, నల్లగొండ జిల్లాలో సిపిఎం కార్యదర్శులు ఎండి జహంగీర్, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి, మాటూరు బాలరాజు, బూర్గు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి ,ఎండి పాషా, పుట్టపాక మాజీ ఎంపీటీసీ మర్రి వసంత, నాయకులు గడ్డం వెంకటేష్, దంతగాని పెద్దలు, తుమ్మల నర్సిరెడ్డి, ఐతరాజు గాలయ్య, పల్లె మధు, పిట్ట రాములు, వర్గాల చంద్రశేఖర్, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**
**నల్లగొండ మండలం, దొనకల్ గ్రామంలో మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 33/ 11 కేవీ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన**
**బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి, ఈ ప్రాజెక్టు ద్వారా దొనకల్ చెరువును సైతం నింపుతం**



అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శు క్రవారం అయన నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, దొనకల్ గ్రామంలో మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 33/ 11 కేవీ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ చుట్టుపక్కల ప్రాంతం మొత్తం బోరు బావుల పై ఆధారపడిన ప్రాంతమని, బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు ద్వారా చెరువులను నింపుకున్నట్లయితే ఈ కష్టాలు తీరుతాయని అన్నారు. విద్యుత్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఇటీవల జిల్లాలో ఏడు 33 / 11 కేవీ సబ్ స్టేషన్లను మంజూరు చేయడం జరిగిందని, వారంలో రేగట్ట 3/11 కేవి సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, ఈ ప్రాజెక్టు ద్వారా దొనకల్ చెరువును సైతం నింపుతామని తెలిపారు. కాలువలను సంబంధించిన సర్వే చేయడం జరుగుతున్నదని, 25 కోట్ల రూపాయల నిధులు సైతం విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు. ఎస్ఎల్ బీసీ సొరంగం పనుల పూర్తికి 2200 కోట్లు కేటాయించడం జరిగిందని, తాను ఎల్లప్పుడూ రైతులు ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తామని, తెలంగాణ రాష్ట్రం కోసం ముందుగా రాజీనామా చేసింది తానేనని తెలిపారు. బడ్జెట్లో వ్యవసాయానికి 72,000 కోట్ల రూపాయలు కేటాయించామని, ప్రాజెక్టుల కోసం 22 వేల కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. రెండు మూడు సంవత్సరాలలో పెండింగ్లో ఉన్న అన్ని ప్రాజెక్టుల పనులను పూర్తిచేస్తామని ఆయన తెలిపారు. దొనకల్ లో లూజ్ వైర్ల సమస్యను పరిష్కరించాలని, అదేవిధంగా 5 ఎం వి ఏ పవర్ ట్రాన్స్ఫార్ములు రెండు మంజూరు చేయాలని పక్కనే ఉన్న సీఎండీ బిక్షపతితో ఆయన కోరారు. రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, క్యాబినెట్లో 100 కోట్ల రూపాయలు పెట్టడం జరిగిందని, యువత వృధాగా ఉండకుండా ఏదో ఒక పని నేర్చుకోవాలని కోరారు. హైదరాబాద్- విజయవాడ 6 లైన్ల రహదారి పనులకు 2000 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తో మాట్లాడి. ఆర్ ఆర్ ఆర్ ప్రాజెక్టుకు 15000 కోట్లు కేటాయించామని చెప్పారు. జిల్లాలో రైతుల ధరణి సమస్యలను పదివేల దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిష్కరించాలని తెలిపారు. జిల్లాలో అవసరమైన ప్రాంతాలలో రహదారులను అభివృద్ధి చేస్తున్నామని, ఆర్ అండ్ బి రోడ్లతో పాటు, పంచాయతీరాజ్ రోడ్లు, సిసి రోడ్లను చేపట్టడం జరిగిందని వెల్లడించారు. రాష్ట్ర ట్రాన్స్కో సిఎండి బిక్షపతి మాట్లాడుతూ దొనకల్ ప్రాంతానికి అడిగిన వెంటనే సబ్స్టేషన్ మంజూరు చేయడం జరిగిందని, అంతేకాక రాష్ట్ర రోడ్లు, భవనాలు శాఖ మంత్రి కోరిక మేరకు మరో ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేశామని, రెండు మూడు నెలల్లో దొనకల్ 33/11 కె వి సబ్ స్టేషన్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ రైతులు బాగుంటేనే అందరూ బాగుపడతారని, దీంతోపాటు, విద్య, వైద్య సేవలు పేద ప్రజలకు అందించాలని, అలాగే నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు దొనకల్లు సబ్ స్టేషన్ ద్వారా వీలవుతుందని, రెండు, మూడు నెలల్లో ఈ సబ్ స్టేషన్ పనులను పూర్తి చేస్తామని విద్యుత్ అధికారులు తెలపడం సంతోషకరమైన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో ఎస్ ఈ చంద్రమోహన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి,ఎలక్ట్రిసిటీ డి ఈ, మాజీ జడ్పిటిసి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

తుంగతుర్తి జులై 26 (ప్రజా జ్యోతి) : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని పద్మశాలి భవన్లో జరిగిన విస్తృత నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎంతో మంది వీర యోధులను అందించిన పురిటి గడ్డ తుంగతుర్తి అని అన్నారు.నిజం నిరంకుశ పాలనలో దొరలు,దోపిడీదారులు నిర్బంధ వసూళ్లకు వ్యతిరేకంగా భూమి,భుక్తి,విముక్తి కావాలని వెట్టిచాకిరి అంతం కావాలని ఈ ప్రాంతంలో తెలంగాణ రైతాంగ పోరాటంలో బొమ్మగాని ధర్మభిక్షం,భీమ్ రెడ్డి నరసింహారెడ్డి,మల్లు స్వరాజ్యం,దాయం రాజారెడ్డి,తొట్ల మన్సూర్,గుంటకండ్ల పిచ్చిరెడ్డి,మూల అనంతరెడ్డి, దొంగరి ముత్తులింగం లాంటి వాళ్ల విరోచిత పోరాటాలు మరవలేమన్నారు.నేటి పాలకవర్గాలు ఎన్నికలకు హామీలు పారదర్శకంగా అమలు చేయాలని గత ప్రభుత్వంలో ఇంటి స్థలాలు,రెండు పడకల గదులు ఇల్లు కట్టిస్తారని పేద ప్రజలు ఎదురు చూసి అలసిపోయారని అన్నారు.ఈ ప్రభుత్వం గుర్తించి గృహ జ్యోతి పథకం అమలు చేయాలని అర్హులకు రేషన్ కార్డులు అందిస్తేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి చేకూరగలదని ప్రభుత్వానికి సూచించారు.కేంద్ర బడ్జెట్లో తెలంగాణ విభజన హామీలకు నిధులు కేటాయించక పోవడం రాష్ట్రంలో బిజెపి ఎంపీలు కేంద్ర మంత్రి పదవుల్లో ఉండి కూడా నిధులు తేవకపోవడం వారి చేతకానితనానికి అద్దం పడుతుందన్నారు. తక్షణమే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి సిపిఐ,జిల్లా సమితి సభ్యులు బూర వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారం, సిపిఐ మండల కన్వీనర్ పాల్వా యి పున్నయ్య, గిరిజన సమైక్య నాయకులు ప్రతాప్, సిపిఐ నాయకులు బానోత్ సతీష్,రవీందర్, రోశయ్య, సత్యనారాయణ,దేవేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రవ్యాప్తంగా ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలి

**మోతె మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ప్రారంభించిన :టీఎస్ జేప రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి....**



మోతె జూలై 26( ప్రజా జ్యోతి ): గౌరవ అతిథులుగా హాజరైన మండల తహసిల్దార్, ఎంపీడీవో,వివిధ రాజకీయ పార్టీల నాయకులు....

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సౌకర్యాలతో కూడిన ప్రెస్ క్లబ్ భవనాలను నిర్మించాలని స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ....సమాజానికి దిశా నిర్దేశం చేసే ఫోర్త్ ఎస్టేట్ మీడియాకు సరైన గౌరవం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 90% జర్నలిస్టులకు పక్కా ప్రెస్ క్లబ్ భవనాలు లేక హెూటల్లో చెట్ల కింద ప్రైవేటు భవనాల మెట్ల పైన కూర్చొని కాలం వార్తలు సేకరించే దయనీయమైన పరిస్థితి నెలకొన్నదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా భవనాలు నిర్మించాలని కోరారు. అదేవిధంగా జర్నలిస్టుల సమస్యలన్నింటినీ పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సంఘమిత్ర, మండల ఎంపీడీవో హరి సింగ్, భారత రాష్ట్ర సమితి మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ, భాస్కర్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బి శ్రీనివాస్, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు దోసపాటి రాములు, బిజెపి మండల ఉపాధ్యక్షులు కొడిసే వెంకన్న, టీఎస్ జెప రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌసుద్దీన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువరన్ ఆచార్యులు, రాష్ట్ర సహాయ కార్యదర్శి చిలకల చిరంజీవి, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఏర్పుల సాయి కృష్ణ , మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గట్టిగుండ్ల రాము, ఉపాధ్యక్షులు మాలోత్ కోటి నాయక్, కోశాధికారి గురిజాల వెంకన్న, సహాయ కార్యదర్శి డి ఎలీషా, కమిటీ సభ్యులు కొండ ఉదయ్, అన్ని పార్టీల నాయకులు మాజీ ఎంపీపీ శంకర్ నాయక్ , ఆర్.టి.ఐ నాయకులు, నాయకులు పేర్ల రామయ్య, సిఐటియు మండల కన్వీనర్ దోసపాటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగానిశ్రీనివాస్ గౌడ్**

నల్గొండ జులై 26 ,ప్రజా జ్యోతి: బీజేపీ నల్గొండ మండల కార్యవర్గ సమావేశం నల్గొండ మండల అధ్యక్షుడు బోగరి అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లాలని,మరియు రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కార్యకర్తలు అందరి కష్టపడి గ్రామాల్లో సర్పంచిగా గెల్పొందాలని కార్యకర్తలకు సూచించారు. అదేవిధంగా మండలంలో పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి పార్టీకి అత్యధిక ఓట్లు వేసిన మండల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతేపక సాంబయ్య,మండల ప్రధాన కార్యదర్శి లు కొత్తపల్లి ప్రమోద్, చామకూరి మహేష్ ,దళిత మోర్చా నాయకులు బాకీ నరసింహ, మహిళ నాయకురాలు ఇరిగి చిలకమ్మ మండల ఉపాధ్యక్షులు రేగట్టే రూక్న గౌడ్ ,కొత్తపల్లి వెంకన్న ,సైదా చారి మండల నాయకులు జంజీరాల మల్లికార్జున్ బుచ్చాల నాగరాజు గౌడ్, శ్రీహరి పనస సురేష్ పోతేపక నవీన్, కందుకూరి సుధాకర్, దుబ్బాక లక్ష్మణ్ ,జనయ్య ,నరాముల లింగస్వామి సూరిగిరి వెంకట్ రెడ్డి రాజేష్ వెంకన్న ఎస్.కె సాదక్ మరియు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు..





# నల్లగొండలో ముగిసిన జాబ్ మేళా

నల్లగొండ జులై 26(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మినీ జాబ్ మేళా విజయవంతంగా ముగిసింది. ఈ జాబ్ మేళాకు మూడు ప్రముఖ కంపెనీలు హాజరు కాగా మొత్తంగా 65 మంది అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు. వీరిలో 22 మంది ప్రాథమిక ఎంపిక కాగా ఇద్దరూ పేటీఎం సంస్థలో ఉద్యోగం సాధించారు. ఉద్యోగం పొందిన వారికి ఉపాధి కల్పన కార్యాలయం జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సామ మాధవరెడ్డి ఇద్దరికీ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై ప్రతినెలా క్రమం తప్పకుండా రెండు జాబు మేళాలు నిర్వహించడం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేయునట్లు తెలిపారు.

# ఆసుపత్రిలో 24 గంటలు డాక్టర్లను అందుబాటులో ఉంచాలి

**ప్రగతిశీల యువజన సంఘం**



భూదాన్ పోచంపల్లి, జులై 26 (ప్రజాజ్యోతి): మండల ప్రభుత్వ ప్రాథమిక హాస్పిటల్ సదుపాయాలపై పి.వై.ఎల్. ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి పట్టణ కార్యదర్శి శివ మాట్లాడుతూ ఆసుపత్రిలో 24గంటలు డాక్టర్లు అందుబాటులో లేక ఎమర్జెన్సీ కేసులు వస్తే హైదరాబాద్ కి పంపుతున్నారని వెంటనే ఆసుపత్రిలో 24 గంటలు డాక్టర్లను అందుబాటులో ఉంచి మెరుగైన వైద్యం రోగులకు అందించాలని అన్నారు. అలాగే అడ్మిట్ అయిన రోగులకు 3పూటలా భోజన ఏర్పాట్లు చేయాలనీ కోరారు. అదే విదంగా స్వీపింగ్ ఉద్యోగులకు సమయానికి జీతాలు అందించాలని, హాస్పిటల్స్ సమస్యలు అన్నిటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.నరసింహ కె. సత్తయ్య యాదయ్య బాలు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా, డెంగ్యూలపై అప్రమత్తంగా ఉండాలి

**"డ్రైడే - ఫ్రైడే" లో నిల్వ ఉన్న నీటిని తొలగించిన మున్సిపల్**



భూదాన్ పోచంపల్లి, జులై 26 (ప్రజాజ్యోతి): సిజినల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి కోరారు. శుక్రవారం రోజున పోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి 13వ వార్డులో పర్యటించి ఇళ్ళల్లో ఉండే టుబ్బులు, సిమెంట్ ట్యాంకులు, పాత టైర్లు, కూలర్లు, డ్రమ్ములు, రోళ్లు ఇతర సామాన్లలో చాలా రోజుల నుండి నిల్వ ఉన్న నీటిని తొలగించి, ప్రజలు వాటిని శుభ్రపరచుకోవాలని తద్వారా దోమలు పెరగకుండా నియంత్రించడం ద్వారా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను నివారించవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్ర్యమంలో ప్రభుత్వ వైద్య అధికారులు, ఏ.ఎన్. ఎమ్లు, ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారు... దండం పెడతాం... మా స్కూలుకు పంతులును ఇవ్వరా ?

తుంగతుర్తి జులై 26 (ప్రజా జ్యోతి) : కలెక్టర్ గారు మీకు దండం పెడతాం... మాది అసలే మారుమూల తండా మా స్కూలుకు పంతులు రావడం లేదు. దీంతో మేము చదువుకు దూరం అవుతున్నాం అంటూ విద్యార్థులు కలెక్టర్ కు రెండు చేతులెత్తి వేడుకుంటున్నారు. ఇది ఎక్కడో కాదు సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని జేత్య తండా పరిస్థితి శుక్రవారం జనం సాక్షి ప్రతినిధి తండాకు వెళ్లి పరిశీలించగా పాఠశాలలో ఆరుగురు విద్యార్థులు ఉన్న ఉపాధ్యాయుడు హాజరు కాకపోవడంతో విద్యార్థులు ఆడుకుంటున్న పరిస్థితి కనబడింది. ఈ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పాఠశాల ప్రారంభం నుండి నేటి వరకు విధులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా హాజరు కావడం లేదు .దీంతో తండాకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు మండల విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసిన లాభం లేదని దీంతో తమ పిల్లలు చదువుకు దూరం కావాల్సి వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. అప్పుడప్పుడు ఎంఈఓ కార్యాలయంలో ఉన్న సి ఆర్ పి ని పాఠశాలకు పంపిన అట్టి సిఆర్పి సెలవు పెడితే అంతే సంగతులు గత మూడు రోజుల నుండి సిఆర్పి సెలవులో ఉండగా ప్రత్యామ్నాయంగా మరొక ఉపాధ్యాయుడిని కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గాని ఎంఈఓ గాని పంపకపోవడంతో విద్యార్థులు ఒక్కరే హాజరై చదువు సంధ్యలు లేక ఇంటికి వెళుతున్నారు . ఈ విషయాన్ని అధికారులకు విన్నవించిన ఉపాధ్యాయుడునీ నియమించడంలో అధికారులు పూర్తిగా వైపల్యం చెందారని తండావాసులు ఆరోపిస్తున్నారు. మండలంలో ఇప్పటికే కొన్ని పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉపాధ్యాయులు ఎక్కువ ఉన్న పాఠశాలల నుండి ఒకరిని తమ పాఠశాలకు డిప్యూటేషన్ పై పంపి తమ విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు..

# అసోంలో తెలంగాణ ఆర్మీ జవాన్ మృతి

**నేడు మదారి గూడెంలో జవాన్ అంత్యక్రియలు**





హాలియా,జులై26(ప్రజా జ్యోతి) : అసోం రాష్ట్రంలో భద్రత దళాల్లో విధులు నిర్వహిస్తున్న తెలంగాణకు చెందిన జవాన్ ఈరేటి మహేష్( 24) మృతి చెందినాడు.నల్లగొండ జిల్లా అనుముల మండలం మదారిగూడెం గ్రామానికి చెందిన మహేష్ 2022 లో సూర్యాపేట ఆర్మీ నియామకాలలో అగ్నిపథ్ కు ఎంపికై సైన్యంలో చేరాడు.అసోం లోని దబీర్ ఘట్ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్నాడు. వాతావరణ పరిస్థితులు అనుకూలించక అనారోగ్యానికి గురికావడంతో జ్వరం చాతిలో నొప్పి రావడంతో ఈ నెల 9న సైనిక ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం రాత్రి మృతి చెందాడు. ఇది ఇలా ఉంటే విధి నిర్వహణలో మృతి చెందిన ఈరేటి మహేష్ తండ్రి యాదయ్య ముగ్గురు కుమారులు కాగా ఇద్దరు జవాన్ లే కావడం గర్వకారణం.రెండో కుమారుడు ఈరేటి నరేష్ 3019 సంవత్సరంలో మిలటరీలో చేరాడు.అన్న సైనికుడు కావడంతో తాను కూడా దేశానికి సేవ చేస్తానని మహేష్ 2022 లో అగ్ని పథ్ పథకంలో భాగంగా ఉద్యోగంలో చేరినాడు.చిన్న కుమారుడు ఈరేటి మహేష్ మృతి చెందడంతో మదారి గూడెం గ్రామం లో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి.గ్రామస్తులకు విషయం తెలవడంతో ఒక్కసారిగా మహేష్ కుటుంబానికి వెళ్లి తల్లిదండ్రులను ఓదార్చుతున్నారు. మహేష్ దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బాధ్యతలు నిర్వహించిన మహేష్ మరణం తమ గ్రామానికి ఎంతో గర్వకారణం అని గ్రామస్తులు పేర్కొన్నారు. కుమారుడి అకాల మరణం చెందడంతో తల్లి గుండెలు అవిసేల రోధిస్తుండడంతో ఇంటికి వచ్చిన వారందరినీ కంటతడి పెట్టిస్తోంది. నేడు మదారి గూడెం గ్రామంలో అధికారుల అంచనాలతో అంత్యక్రియలు జరగనున్నట్లు తెలుస్తోంది.



## నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరం

తుంగతుర్తి జులై 26 (ప్రజా జ్యోతి) : అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న తుంగతుర్తి నియోజకవర్గానికి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం శోచనీయమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు.శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గానికి నిధులు కేటాయించుకోని వెనుకబడిన ఎస్సీ రిజర్వుడు అయిన తుంగతుర్తి నియోజకవర్గానికి నిధులు కేటాయించకపోవడం అన్యాయం అన్నారు.కొడంగల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏ విధంగానైతే అయిందో తుంగతుర్తిని కూడా తుంగతుర్తి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లాగా చేయాలన్నారు.తుంగతుర్తి నియోజకవర్గానికి 5000 కోట్లు నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాజుల మహేందర్,చిరంజీవి,శంకర్, భూతం సాగర్,ఉప్పుల లింగయ్య,పూసపల్లి శ్రీను,కత్తుల నరేష్,పోడేటి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్పి లో పనిచేస్తున్న ఎన్ఎంఆర్లను పర్మినెంట్ చేయాలంటూ మంత్రి ఉత్తమ్కు వినతి



మిర్యాలగూడ,జూలై 26, ( ప్రజా జ్యోతి ): నీటిపారుదల శాఖలోని ఎన్ఎస్పి విభాగంలో పనిచేస్తున్న తమను పర్మినెంట్ చేయాలని ఎన్ఎంఆర్ లు శుక్రవారం హైదరాబాద్ లో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎన్ఎస్పీలో ఎన్ఎంఆర్లుగా పనిచేస్తున్నామని చెప్పారు. తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేసి ఆదుకోవాలని కోరారు. రిటైర్మెంట్ తర్వాత ఎన్ ఎంఆర్ లకు ఎలాంటి బెనిఫిట్స్ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం విధి నిర్వహణలో కాల్వల వెంట తిరుగుతున్నామని పనికి తగ్గ వేతనం అందడం లేదని వాపోయారు. ఎన్ఎంఆర్ లను పర్మినెంట్ చేసి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, జీతంలో సగం పెన్షన్ ఇవ్వాలని కోరారు.స్పందించిన మంత్రి సమస్యను సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎమ్ఆర్ సంఘం నాయకులు రాములు, మూర్తుజా, మహబుబ్ అలి, నాగేశ్వర్రావు ఉన్నారు.

## కార్మికుల సంక్షేమం లేని విస్మరించిన బడ్జెట్

**కార్మికుల సంక్షేమాన్ని మర్చిన బట్టి విక్రమార్క**

**భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కన్వీనర్ అనంతుల సతీష్**



కోదాడ టౌన్26 (ప్రజా జ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2024-2025 బడ్జెట్ లో కార్మికుల గురించి ఒక్క పైసా కూడా ఖర్చు చేయక పోవడం అన్యాయం అని చేసినా కేటాయింపులు పేపర్ వరకు పరిమితం కాకుండా ఖర్చు చేయాలనీ రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులు కార్మిక వర్గానికి ఏ మాత్రం ప్రయోజనం కలిగించే అవకాశం లేదన్నారు... కార్మిక సంక్షేమం మరచి పొయ్యారన్నారు... బట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో రాష్ట్ర లో ఉన్న హమాలీ కార్మికులకు సంక్షేమ అభివృద్ధి ఊసే ఎత్తక పోవడం అన్యాయం అన్నారు...వైద్య రంగం లో పని చేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికుల కనీస వేతనాలు విషయాన్ని బడ్జెట్ లో చూపక పోవడం పేద వర్గాల కార్మికుల పట్ల ప్రభుత్వ చిత్త శుద్ధి అర్థం అవుతుందన్నారు..జిల్లాకొక ఈ ఎస్ ఐ హాస్పిటల్ నిర్మించాలని , గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతీ నెల వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు చేసి నేరుగా వారి అకౌంట్ లోకి వెయ్యాలన్నారు..అసంఘిటిత రంగ కార్మికులకు పింఛన్లు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నారు..

## ప్రజలకు అందుబాటులో హెచ్.పీ గ్యాస్ సేవలు

సంస్థాన్ నారాయణపురం, జూలై 26, (ప్రజాజ్యోతి) : హెచ్.పీ గ్యాస్ సేవలు ప్రజలకు మరింత అందుబాటులోకి వచ్చాయని మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం వావిళ్ళపల్లి గ్రామంలో సాయి శ్రీ హెచ్.పీ గ్యాస్ సిఎస్సి సెంటర్ ను శుక్రవారం మాజీ ఎంపీపీ గుప్త ఉమా ప్రేమ చందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వావిళ్ళపల్లి గ్రామంలో హెచ్.పీ గ్యాస్ సెంటర్ ఏర్పాటు వల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి అన్నారు. ప్రజలు గ్యాస్ రీఫిల్ కోసం సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండల కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. సొంత గ్రామంలోని గ్యాస్ అందుబాటులో ఉంటుందని వివరించారు. ఈ సేవలను ఇక్కడి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు గుత్త ప్రేమ్చందర్ రెడ్డి, శ్రీరాముల నరసింహ, మందుగుల బాలకృష్ణ, ఐతరాజు చంద్రయ్య, జక్కర్తి రాజు, పెద్దగోని స్వామి, జక్కయ్య, సత్తయ్య, మారయ్య, దుబ్బాక రవి, మైసయ్య, గ్యాస్ సెంటర్ యజమాని శ్రీరాముల రవి తదితరులు పాల్గొన్నారు.




## వన మహోత్సవ కార్యక్రమం



జూలై 26 పెద్ద అడిశర్లపల్లి ప్రజా జ్యోతి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కోదండపురం గ్రామ%శీ% లోయూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో పోలే శ్రావణ్ మాట్లాడుతూ చెట్లను పెంచడం ద్వారా సమృద్ధిగా వర్షాలు కురువడం మరియు పర్యావరణ పరిరక్షణ ఉంటుందని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో యూత్ సభ్యులు బుర్రి దయాకర్ పోలే ప్రభు బుర్రి అచ్చిత్ పోలే శ్రావణ్ గనిపల్లి నితిన్ పోలే నరేష్ తదితరులు పాల్గొన్నారువిద్యానగర్ కాలనీలో

## గోరింటాకు పండుగ సందడి

**మహిళల ఆషాడ మాసం సందర్భంగా**



నల్లగొండ జులై 26 , (ప్రజా జ్యోతి): ఘనంగా గోరింటాకు పండుగ. నల్లగొండ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో ని విద్యానగర్ పార్కులో మహిళలు ఆషాఢ మాసం సందర్భంగా శుక్రవారం రోజు గోరింటాకు పండుగ సందడి చేశారు. మహిళలంతా ఒకే చోట చేరి రోట్లో గోరింటాకు నూరి ఒకరికొకరు పెట్టుకొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు సంధ్యారాణి గాయత్రి, తుమ్మల పద్మ, వీణ రెడ్డి, లీలావతి, గోవిందమ్మ, పద్మావతి, యాదమ్మ, రజిని, కవిత, రేణుక, నీలిమ, పద్మ, సత్యమ్మ, రాధా, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీతో రైతన్న హ్యాపీ

**డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు**



తుంగతుర్తి జులై 26 (ప్రజా జ్యోతి) : మాట తప్పేది లేదు... మడమ తిప్పేది లేదు అని మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణమాఫీ విషయంలో చాటి చెప్పిందని, ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పాలకవర్గం సమావేశంలో మండలంలో సొసైటీ కింద 507 మంది రైతులకు గాను రూ.2,48,98,197 కోట్లు రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...కొత్తగా రుణం తీసుకోవాల్సిన రైతులకు ఎకరానికి రూ.45 వేల చొప్పున రూ.1.50 లక్షల వరకు రుణం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, సొసైటీ బలోపేతానికి పాలకవర్గం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మోదెం శ్రీలత, అసిస్టెంట్ మేనేజర్ షరీఫ్, డైరెక్టర్లు యాదగిరి, రామచంద్రు, ముజీబ్, బిక్షం రెడ్డి, రవీందర్ రెడ్డి, యాకయ్య, ఈదప్ప, రామ నర్సమ్మ, పూలమ్మ, చాంప్ల నాయక్, సొసైటీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది యాదగిరి, మహేష్, ఉమేష్ పాల్గొన్నారు.

# మాగులపల్లి టోల్ ప్లాజా ఆధ్వర్యంలో మోడల్ స్కూల్లో డైనింగ్ హాల్ నిర్మాణం




నల్లగొండ జులై 26 : ప్రజా జ్యోతి: ప్రోగ్రాంలో భాగంగా క్యూబ్ హైవేస్ రూట్స్ ఫౌండేషన్, నామ్ ఎక్స్‌ప్రెస్వే లిమిటెడ్ మాడ్గులపల్లి టోల్ ప్లాజా ఆధ్వర్యంలో శుక్రవారం తిప్పర్తి మోడల్ స్కూల్ పాఠశాలకు సుమారు 3.75 లక్షల డైనింగ్ హాల్ నిర్మాణం చేయించి ఇచ్చారు, మరియు,తిప్పర్తి కస్తూరి భా గాంధీ విద్యాలయంలో,5 టేబుల్స్,4 బీరువాలు 1 ఇన్వర్టర్ మరియు మాడుగులపల్లి కస్తూరి భా గాంధీ విద్యాలయంలో. కంప్యూటర్ ప్రింటర్ టేబుల్ కుర్చీ అందచేశారు . కేశరాజుపల్లి ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు 16 కుర్చీలను బహూకరించారు. ఈ కార్యక్రమం లో ప్రాజెక్టు హెడ్. శ్రీకాంత్ బాబు ప్రాజెక్టు మేనేజర్ ప్రసాద్ ప్లాజా మేనేజర్ వెంకటేశ్వర్లు ,షాహిదుల్ల, మేఘన ,నరేష్ ,మదార్, హెడ్ మాస్టర్ నరహరి తదితరులు పాల్గొన్నారు .

# గుట్కా ప్యాకెట్లు పట్టివేత

**ఎస్సై అజయ్ కుమార్**

నడిగూడెం, జులై 26, ప్రజా జ్యోతి : మండల పరిధిలోని వల్లపురం గ్రామంలో ఉపేందర్ కిరాణం షాప్ లో శుక్రవారం పక్కా సమాచారం మేరకు నడిగూడెం పోలీస్ ఆధ్వర్యంలో నిషేధిత గుట్కా ప్యాకెట్లను సుమారు 3350 రూపాయల విలువగల గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ అజయ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో నిషేధిత గుట్కా ప్యాకెట్లను ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని, యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు.



# ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు నిధులేవి

**వాసవి సేవా సమితి జిల్లా కన్వీనర్ బచ్చు పురుషోత్తం**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 26(ప్రజాజ్యోతి):తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో ఆర్యవైశ్యులకు తీరని అన్యాయం జరిగిందని శ్రీ వాసవి సేవా సమితి జిల్లా కన్వీనర్ బచ్చు పురుషోత్తం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు ఆ పార్టీలో ఉన్న ఆర్యవైశ్యులు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్యవైశ్యులకు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్న తరుణంలో బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం దారుణం అన్నారు. ఆర్యవైశ్యుల్లో ఎంతోమంది నిరుపేదలు ఉన్నారని వారికి కార్పొరేషన్ ఎంతగానో ఉపయోగ పడుతుంది అన్నారు. ప్రభుత్వం కు ఆర్యవైశ్యులపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఆర్యవైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలన్నారు.



# జాతీయ "కళారత్న" అవార్డుకు ఎంపికైన సూక్ష్మ కళాకారిణి గుంటూరు గేయవర్షిణి

**30వేల బియ్యపు గింజలపై నరసింహనామాన్ని లిఖించిన బాలిక -సెప్టెంబర్ 5న తిరుపతిలో అవార్డు అందుకోనున్న గేయవర్షిణి**





మిర్యాలగూడ, జులై 26,( ప్రజా జ్యోతి ): సూక్ష్మ అక్షరాలు, బొమ్మలు లిఖించడంలో ప్రతిభ చూపుతున్న మిర్యాలగూడ పట్టణానికి చెందిన గుంటూరు శ్రీనివాస్, లక్ష్మి దంపతుల కుమార్తె గేయవర్షిణి ని జాతీయ 'కళారత్న' అవార్డు వరించింది. ఇంటర్మీడియట్ చదువుతున్న గేయ వర్షిణికి చిన్నతనం నుండి సూక్ష్మ కళ పట్ల ఆసక్తితో ప్రతిభ సాధించింది. ఇటీవల మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా అత్యంత దీక్షతో 30 వేల బియ్యపు గింజల పై నరసింహస్వామి నామాలను లిఖించి సమర్పించింది. గేయ వర్షిని ప్రతిభను గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ వారు ఆమెను జాతీయ కళా రత్న అవార్డుకు ఎంపిక చేసినట్లు ప్రకటించారు. ఈ మేరకు ఎంపిక పత్రాన్ని అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ఎం గౌతమ్, రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు లు బాలిక తండ్రి శ్రీనివాస్ కు అందజేశారు. దక్షిణాది రాష్ట్రాలకు చెందిన 60 మంది డెలిగేట్స్ తో సెప్టెంబర్ ఐదున ఆంధ్ర ప్రదేశ్ లోని పుణ్యక్షేత్రమైన తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 8వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ లో గేయవర్షిణికి జాతీయ కళా రత్న అవార్డును అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతిభతో జాతీయ అవార్డుకు ఎంపికైన బాలికను పలువురు అభినందించారు.

# శ్రీ వాసవి దేవాలయంలో శాకంబరి ఉత్సవాలు

సూర్యాపేట టౌన్ జులై 01(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు శుక్రవారం శాకంబరి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి మాతను కూరగాయలతో అలంకరణ చేశారు. ఈ సందర్భంగా దేవాలయంలో వెంచేసి ఉన్న నాగేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకములు నిర్వహించి. శ్రీ వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్దసంఖ్యలో అమ్మవారి దర్శించుకొని పూజలు నిర్వహించారు. మహిళలు సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం, లలితా సహస్రనామ పారాయణం వాసవి మాత పారాయణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామాల్లో బిజెపి పార్టీని బలోపేతం చేద్దాం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం**

**పోచంపల్లిలో బిజెపి విస్తృత సాయి సమావేశం**




భూదాన్ పోచంపల్లి, జులై 26 (ప్రజాజ్యోతి): రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో బిజెపి పార్టీని మరింత బలోపేతం చేద్దామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం అన్నారు. పట్టణ కేంద్రంలో బిజెపి పార్టీ విస్తృత స్థాయి సమావేశం పట్టణ అధ్యక్షులు దబ్బికారి సాయిష్ మండల అధ్యక్షుడు రాజు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం కర్నాటి ధనంజయ పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఎన్నం శివకుమార్ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ చేనేత జిల్లా కన్వీనర్ గంజి బసవలింగం ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకు వెంకటేశం బిజెపి సీనియర్ నాయకులు నోముల గణేష్ రచ్చ సత్యనారాయణ బండిరాల సుశీల టౌన్ ప్రధాన కార్యదర్శి గొలనుకొండ ప్రభాకర్ ఏల శ్రీను టౌన్ ఉపాధ్యక్షులు చేరాల లింగయ్య ఒంటెద్దు సత్యం టౌన్ క్యాషియర్ సీత లక్ష్మణ్ బూత్ అధ్యక్షులు చిటుకుల అమ్మదాస్ జ్ఞానేశ్వర్ లింగస్వామి సిద్దు వెంకటేశం సార్ లక్ష్మీనారాయణ ఎస్సీ మోర్చా టౌన్ అధ్యక్షులు నరసింహ బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలి

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 27 న చలో కలెక్టరేట్**



సూర్యాపేట టౌన్ జులై 26(ప్రజాజ్యోతి):విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జులై 27 శనివారం చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. శుక్రవారం వియన్ భవన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి తీవ్రమైన నష్టం జరిగిందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తానన్న రేవంత్ సర్కార్ నిధులు కేటాయించడంలో విఫలమైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ఎనిమిది వేల కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయన్నారు దీని ద్వారా విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య కనుగుణంగా తరగతి గదుల నిర్మాణాలను చేపట్టాలన్నారు. సంక్షేమ వసతి గృహాలలో సీట్ల సంఖ్యను పెంచి వసతి గృహాలకు మరియు గురుకులాలకు పక్కా భవనాల నిర్మించాలన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలన్నారు. విద్యాసంస్థల్లో, గురుకులాల్లో విద్యార్థుల అనుమానస్పద మృతుల పట్ల సమగ్ర విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది విద్యార్థులు పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కంపసాటి విష్ణు, ధరావత్ తన్వేష్, అక్కినపల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## బాల్య మిత్రుడు తోటి స్నేహితుడికి ఆర్థిక సాయం

**నరేంద్ర చారి అకాల మరణాన్ని చింతిస్తూ తక్షణ సహాయం అందించిన (2009-2010) మిత్రులు**

ప్రజా జ్యోతి/అడ్డగూడూరు (ప్రతినిధి): యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలానికి చెందిన నరేంద్ర చారి అకాల మరణాన్ని చింతిస్తూ వారి పార్దివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపిన తోటి పదవ తరగతి మిత్రులు తక్షణ సహాయం కింద 21,100 వేల రూపాయలు అందించిన తోటి మిత్రులు

## ప్రభుత్వంపై నిరసన తెలిపిన బిజెపి నాయకులు

**ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం**

చిట్యాల జులై 26 (ప్రజాజ్యోతి): బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ పిలుపుమేరకు చిట్యాల మున్సిపాలిటీ బిజెపిఎస్సీ మోర్చా అధ్యక్షులు జోగు శేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మని దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి నకిరెకంటి మొగులయ్య, కార్యదర్శి మాస శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎస్సీలకు సముచిత స్థానం ఇవ్వలేదనీ గత ప్రభుత్వం కంటే 3500 కోట్లు తగ్గించి దళితులను చిన్న చూపు చూస్తుంధని అధికారంలోకి రాగానే దళితులకు పెద్దపీట వేస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులని విస్మరించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లు వల్ల దళితులకు ఎలాంటి ప్రయోజనం ఉండదనీ జనాభా ప్రాతిపదికగా ఉండవలసినంత బడ్జెట్ ఉండకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్



నియోజకవర్గ ఎస్సీ మోర్చా కన్వీనర్ కోరబోయిన లింగస్వామి,పట్టణ అధ్యక్షులు కురెళ్ళ శ్రీను, ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు పొలిమేర నరసింహ,పట్టణ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి జిట్ట విష్ణు, ఉపాధ్యక్షులు పాల రవి వర్మ, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి కన్నెబోయిన మహాలింగం, సీనియర్ బిజెపి నాయకులు చికిలమెట్ల అశోక్, గుండాల నరేష్, జయారపు రామకృష్ణ, భానుక ఉదయ్ సేన, తీగల శివ, మైల నూకేష్, ఉంద్రాంతి నాగరాజు, ధర్మారెడ్డి, మంద వంశీ, శివ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలి

**ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో 27 న చలో కలెక్టరేట్**




సూర్యాపేట టౌన్ జూలై 26(ప్రజాజ్యోతి):విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ %ూఖీ×% సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జులై 27 శనివారం చలో కలెక్టరేట్ కార్యాక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు.శుక్రవారం వియన్ భవన్ లో ముఖ్య కార్యకర్తల సమావేశ%శీ% లో మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి తీవ్రమైన నష్టం జరిగిందన్నారు.ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తానన్న రేవంత్ సర్కార్ నిధులు కేటాయించడంలో విఫలమైందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ ఎనిమిది వేల కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయన్నారు దీని ద్వారా విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య కనుగుణంగా తరగతి గదుల నిర్మాణాలను చేపట్టాలన్నారు.సంక్షేమ వసతి గృహాలలో సీట్ల సంఖ్యను పెంచి వసతి గృహాలకు మరియు గురుకులాలకు పక్కా భవనాల నిర్మించాలన్నారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలన్నారు. విద్యాసంస్థల్లో,గురుకులాల్లో విద్యార్థుల అనుమానస్పద మృతుల పట్ల సమగ్ర విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.తదితర డిమాండ్లతో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమంలో వేలాది మంది విద్యార్థులు పాల్గొనాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కంపసాటి విష్ణు,ధరావత్ తన్వేష్,అక్కినపల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ బడ్జెట్ ప్రతులు దగ్ధం చేసిన ఎస్ఎఫ్ఐ




మిర్యాలగూడ,జూలై 26, (ప్రజాజ్యోతి): విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించాడాన్ని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.3 శాతం కేటాయించారని ఇది గత ఓటాన్ బడ్జెట్లో కేటాయించిన బడ్జెట్ కంటే తక్కువన్నారు.ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్య ఏ మాత్రం అభివృద్ధి కాదని ఎస్ఎఫ్ఐ భావిస్తోందన్నారు.

కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పి దాని ఊసు బడ్జెట్లో లేదన్నారు. ప్రతి రెండు గ్రామాలకు ఒక గురుకులమన్నారన్నారని ఆ చర్చే లేదన్నారు. యూనివర్శిటీల అభివృద్ధి రాష్ట్రంలో 500 కోట్లతో ఎలా సాధ్యం అవుతుంది. వీటిలో ఉస్మానియా, మహిళా యూనివర్సిటీ 200 కోట్లు పోనూ 300 కోట్లు పలహారం పంచినట్లు పంచారన్నారు. యూనివర్శిటీల నిర్వహణ మినహా అభివృద్ధికి నోచుకోవన్నారు.ప్రజా ప్రభుత్వం ఎలా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తుందో తెలపాలని ఎస్ఎఫ్ఎఐ ప్రశ్నిస్తుందన్నారు.

రాష్ట్రంలో గత బిఆర్ఎస్ పాలనలో యూనివర్శిటీలు దెబ్బతిన్నాయన్నారు.తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం బాసర ఐఐఐటిల లాగా మరో రెండు కేటాయిస్తామని చెప్పి వాటి గురించి కూడా ప్రస్థావనలేదన్నారు. గురుకులాలు నిర్మాణం కోసం కూడా కనీస నిధులు లేవన్నారు. రాష్ట్రంలో 800 పైగా గురుకులాలకు స్వంత భవనాలు లేవని, ఉన్న గురుకులాలలో సరైన మౌళిక సదుపాయాలు లేవన్నారు.తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి నిధులను పెంచి విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్, సైదా నాయక్, టౌన్ కార్యదర్శి నుమాన్, గర్ల్స్ కన్వీనర్ ప్రసన్న, మిర్యాలగూడ దామరచర్ల కార్యదర్శులు వీరన్న, మనీ, నాయకులు నాగ, పుష్ప, అనిల్, సమీర్, చరణ్, వెంకటేశ్వర్లు, బాబి పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా... రాజీవ్ స్మారక ఫౌండేషన్ : ఎం ఏ ఖయ్యుం

**ఆర్థిక సహాయం అందజేత**





చౌటుప్పల్ జులై 26 ( ప్రజా జ్యోతి ) ఆపదలో ఉన్న కార్యకర్తలకు రాజీవ్ స్మారక ట్రస్ట్ అండగా ఉంటుందని రాజీవ్ స్మారక ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ఎం ఏ ఖయ్యుం అన్నారు. కొయ్యలగూడెం గ్రామానికి చెందిన ఆల్మసిపేట గణేష్, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లింగారెడ్డి గూడెం చెందిన బోదుల వెంకులు ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు.విషయం తెలుసుకున్న రాజీవ్ స్మారక ఫౌండేషన్ సభ్యులు ఎం ఏ కాయ్యుమ్, నల్ల నరసింహాలు కొయ్యలగూడెం, లింగారెడ్డి గూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం ఆల్మసిపేట గణేష్,బోదుల వెంకులు ల కుటుంబ సభ్యులను పరామర్శించారు.రాజీవ్ స్మారక ఫౌండేషన్ చైర్మన్ రావుల మాధవ రెడ్డి సహకారం తో ఆల్మసిపేట గణేష్ కుటుంబ సభ్యులకు రూ.15 వేలు,బోదుల వెంకులు కుటుంబ సభ్యులకు రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ కొరగోని లింగస్వామి,ఉదరి యాదయ్య, సూర్కంటి వెంకట్ రెడ్డి,భగవంత రెడ్డి, కొయ్యలగూడెం

గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేష్, మాచర్ల సంతోష్ కుమార్, గుర్రం మోహన్ రెడ్డి, ఎర్రగుంట నర్సింహ, ఎర్రగుంట సర్వయ్య, పొట్టబత్తిని వాసుదేవ్,పొట్టబత్తిని పురుషోత్తం, రసాల నర్సింహ, గడ్డం అశోక్, ఎర్రగుంట శంకర్, ఎర్రగుంట కిరణ్, ఊదరి భాస్కర్, పుష్పక మల్లేష్, ఊదరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

**కార్యకర్త కుటుంబానికి అండగా నిల్చిన కాంగ్రెస్ నాయకులు**

చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఆల్మసి పేట గణేష్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు.శుక్రవారం ఆల్మసి పేట గణేష్ కుటుంబ సభ్యులను కొయ్యలగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు.ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఆల్మసి పేట గణేష్ కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేష్, మాచర్ల సంతోష్ కుమార్, గుర్రం మోహన్ రెడ్డి, ఎర్రగుంట నర్సింహ,ఎర్రగుంట సర్వయ్య, పొట్టబత్తిని వాసుదేవ్,పొట్టబత్తిని పురుషోత్తం, రసాల నర్సింహ, గడ్డం అశోక్, ఎర్రగుంట శంకర్, ఎర్రగుంట కిరణ్, ఊదరి భాస్కర్, పుష్పక మల్లేష్, ఊదరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.